సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 24 । నవంబర్ । 2024



నమ్మించి.. నగరానికి తీసుకొచ్చి..
తనతో పాటు పనిచేసే కార్మికురాలిని నమ్మించి నగరానికి తీసుకువచ్చింది. పక్కా ప్రణాళికతో హత్య చేసి ఆమె ఒంటిపై ఉన్న నగలతో ఉడాయించిన మహిళను పోలీసులు పట్టుకున్నారు. -8లో



స్టార్స్.. ఫిట్‌నెస్ ట్రైనర్స్..
సినీ తారల వ్యాయామ అవసరాలు విభిన్నం. అందరికీ వ్యాయామ శిక్షణ ఇవ్వడం ఒక ఎత్తయితే.. సెలబ్రిటీలకు ఇవ్వడం మరో ఎత్తు అంటున్నారు స్టార్ ట్రైనర్స్. - సిటీప్లస్‌లో

వాతావరణం
గరిష్ఠం/కనిష్ఠం
29.0/15.0
నగరంలో ఆదివారం ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం పొగమంచు వాతావరణం ఉంటుంది. గరిష్ఠంగా 29, కనిష్ఠంగా 15 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.

యుద్ధ ప్రాతిపదికన భూగర్భ సంపుల నిర్మాణాలు

దానకిశోర్

బంజారాహిల్స్: గ్రేటర్ పరిధిలో నిర్మాణంలో ఉన్న భూగర్భ సంపులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. రాజ్‌భవన్ రోడ్డులోని లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్ ప్రవేశ మార్గంలో భూగర్భ సంపు (రెయిన్ వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్), సచివాలయం ఎదురుగా నిర్మిస్తున్న సంపు నిర్మాణ పనుల పురోగతిని శనివారం ఆయన పరిశీలించారు. గ్రేటర్ పరిధిలో 10 లక్షల నుంచి 40 లక్షల లీటర్ల సామర్థ్యంతో ప్రయోగాత్మకంగా 12 చోట్ల భూగర్భ సంపుల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. వీటిలో నాలుగు పూర్తయ్యాయని దానకిశోర్‌కు జీహెచ్ఎంసీ అధికారులు వివరించారు. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి రోడ్లపై నీరు నిలవకుండా చూడడం, ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేసేందుకు భూగర్భ సంపులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణంలో ఉన్న భూగర్భ సంపులను త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను దానకిశోర్ ఆదేశించారు. 'ప్రజాపాలన-ప్రజా విజయోత్సవం' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్, నెక్లెస్‌రోడ్డు పరిసరాల్లో వేడుకలు నిర్వహిస్తున్న దృష్ట్యా ఆయా ప్రాంతాలను అనుసంధానం చేసే ప్రధాన మార్గాలను సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి దానకిశోర్ వెంట ఉన్నారు.


భూగర్భ సంపులను పరిశీలిస్తున్న దానకిశోర్ తదితరులు

చార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెరిగితే మరింత రయ్ రయ్

- జీవితకాల పన్ను మినహాయింపు
- సిటీజనుల చూపు.. ఈవీల వైపు..
- 400 కేంద్రాల్లో చార్జింగ్ సదుపాయం
- మరో 100 చోట్ల ఏర్పాటుకు ప్రణాళికలు





సైలెంట్ దూకుడు!



గ్రేటర్‌లో 1.7 లక్షలకు చేరిన ఎలక్ట్రిక్ వాహనాలు

గ్రేటర్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు		విద్యుత్ వినియోగం ఇలా..		వాహనాలపైన పన్ను రాయితీ వల్ల లబ్ధి ఇలా.. (సుమారుగా)		
వాహనాలు	సంఖ్య	సంవత్సరం	మిలియన్ యూనిట్లు	వాహనం	ధర	జీవితకాల పన్ను రద్దు (రూపాయలలో)
ద్విచక్ర వాహనాలు	1.45 లక్షలు	2019	91.83	ఓలా ఎస్-1	1.4 లక్షలు	3,6000 (ద్విక్ర వాహనం)
కార్లు	12,765	2020	85.40 (కోవిడ్ ఎఫెక్ట్)	టీవీఎస్ ఐక్యూబ్	1.1 లక్షలు	27,000
ట్యాక్సీలు	2000	2021	112.48	బజాజ్ చేతక్	1.3 లక్షలు	3,5000
ఆటోలు	3,558	2022	153.94	కియా కారు	1.3 కోట్లు	23 లక్షలు (హైఎండ్ కారు)
ఇతర వాహనాలు	4,673	2023	184.99	నెక్సాన్	17 లక్షలు	2.9 లక్షలు
మొత్తం (సుమారుగా)	1.7 లక్షలు	2024	200 (సుమారుగా)	టాటా పంచ్	14 లక్షలు	2.3 లక్షలు
				హ్యుండయ్	46 లక్షలు	7 లక్షలు

సాక్షి, సిటీబ్యూరో: ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) 'సైలెంట్'గా దూసుకెళ్తున్నాయి. నగరవాసులు ఈవీలపై ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం ఈ వాహనాలపై జీవికాల పన్నును మినహాయించడంతో ప్రస్తుతం ప్రతిరోజూ వందకు పైగా ద్విచక్ర వాహనాలు అమ్ముడవుతున్నాయి. ఆటో రిక్షాలు, ఇతర వాహనాల వినియోగం కూడా క్రమంగా పెరుగుతోంది. కార్ల అమ్మకాలు మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. విద్యుత్ చార్జింగ్‌స్టేషన్‌లు డిమాండ్ మేరకు అందుబాటులో లేకపోవడమే ఇందుకు కారణం. ఈవీలపై పన్ను మినహాయింపునివ్వడం వల్ల వివిధ శ్రేణులకు చెందిన కార్లపై కనిష్ఠంగా రూ.50 వేల నుంచి గరిష్ఠంగా రూ.42 లక్షల వరకూ జీవితకాల పన్ను రద్దయ్యే అవకాశం ఉంది. దాదాపు రూ.2.5 కోట్ల విలువైన బీఎండబ్ల్యూ కారుపై రూ.45 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. అలాగే.. టాటా నెక్సాన్, టాటాపంచ్ వంటి బ్రాండ్‌లకు చెందిన కార్లపై రూ.2.3 లక్షల నుంచి రూ.2.9 లక్షల వరకు పన్ను రాయితీ పొందవచ్చు. ఇలా కార్లపై రూ.లక్షల్లో రాయితీ లభిస్తున్నప్పటికీ విద్యుత్ చార్జింగ్ కొరత కారణంగా అమ్మకాలు ఆశించిన స్థాయిలో లేవని ఆటోమొబైల్ డీలర్లు చెబుతున్నారు.

ప్రతీ 3 కిలోమీటర్లకు ఒకటి అవసరం

- ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో కేవలం 400 చార్జింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వం ఏర్పాటు చేసినవి 52 కేంద్రాలు మాత్రమే. మిగతావన్నీ ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలోనే ఉన్నాయి. హోటళ్లు. షాపింగ్ కేంద్రాలు, మాల్స్ తదితర చోట్ల చార్జింగ్ సదుపాయం ఉంది. ఆర్టీసీ డిపోల్లో చార్జింగ్ సదుపాయం ఉన్నా ప్రస్తుతం బస్సుల వినియోగానికే అది పరిమితం. సాధారణ వాహనదారులు వినియోగించేందుకు అవకాశం లేదు.
- ఇటీవల శంషాబాద్ ఎయిర్‌పోర్టులో వాహనాల పార్కింగ్ వద్ద సుమారు 100 చార్జింగ్ యూనిట్‌లను ఒకేచోట ఏర్పాటు చేశారు. అలాంటివి నగరంలోని వీలైనన్ని ఎక్కువ చోట్ల ఏర్పాటు చేయాల్సిన ఉంది. మరోవైపు జాతీయ రహదారులు, సిటీరోడ్లపై వాహనాల డిమాండ్ మేరకు ప్రతి 3 కిలోమీటర్‌లకు ఒకటి చొప్పున చార్జింగ్ స్టేషన్‌లు ఉండాలి. సుమారు 600 చార్జింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని గతంలో ప్రణాళికలను రూపొందించారు. కానీ ఆ దిశగా ఇప్పటి వరకు పురోగతి కనిపించడం లేదు. ఇప్పటికిప్పుడు కనీసం 100 కేంద్రాలు అవసరం.

1.45 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు

విద్యుత్ చార్జింగ్ కేంద్రాల కొరత ఉన్నప్పటికీ ఈవీల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం గ్రేటర్‌లో అన్ని రకాల వాహనాలు సుమారు 75 లక్షల వరకు ఉంటే ఎలక్ట్రిక్ వాహనాలు 1.7 లక్షల వరకు ఉన్నాయి. వీటిలో 1.45 లక్షలు ద్విచక్ర వాహనాలే కావడం గమనార్హం. కార్ల సంఖ్య తక్కువే. కేవలం 12,765 ఎలక్ట్రిక్ కార్లు ఇప్పటి వరకు నమోదయ్యాయి. సుమారు 3,500కు పైగా ఆటోలు, మరో 2 వేల వరకు ట్యాక్సీలు తిరుగుతున్నాయి. ఇవి కాకుండా ఇతర కేటగిరీలకు చెందిన ఎలక్ట్రిక్ వాహనాలు 4,500కు పైగా ఉన్నట్లు అంచనా.

200 మిలియన్ యూనిట్ల విద్యుత్..

దక్షిణతెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్) అంచనాల మేరకు ఈ ఏడాది గ్రేటర్‌లో ఈవీ వాహనాల చార్జింగ్ సుమారు 200 మిలియన్ యూనిట్‌లకు చేరింది. ఏటా విద్యుత్ వినియోగం పెరుగుతూనే ఉంది. ఎలా చూసినా ఎలక్ట్రిక్ వాహనాల పట్ల అన్ని వర్గాల్లో ఆసక్తి పెరిగింది.

ఏ తల్లి కన్నబిడ్డో..!

మూసీ ఒడ్డున పసికందు

- నిలోఫర్ ఆస్పత్రిలో చికిత్స



చాదర్‌ఘాట్: ఏ తల్లి కన్న బిడ్డో. ఓ పసికందు అనాథగా మారాడు. శనివారం ఉదయం వాహెద్‌నగర్ (ఓల్డ్ మలక్‌పేట్) మూసీ నది ఒడ్డున అప్పుడే పుట్టిన మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారు. పసికందు ఏడుస్తున్న శబ్దం విన్న స్థానికులు చాదర్‌ఘాట్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ భరత్ ఆధ్వర్యంలో అజంపురా డివిజన్‌లోని ముస్లిం మెటర్నిటీ హాస్పిటల్‌లో పసికందుకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం శిశు సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చిన్నారికి చికిత్స అందిస్తున్నట్లు ఎస్ఐ భరత్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

తాగారు.. దొరికారు!

- ఈ ఏడాది ఇప్పటివరకు 52,080 డీడీ కేసులు
- గత మూడు నెలల్లో 824 మందికి జైలు శిక్ష

సాక్షి, సిటీబ్యూరో: నగర ట్రాఫిక్ పోలీసులు మందుబాబుల మత్తు వదిలిస్తున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 52,080 డ్రంకెన్ డ్రైవ్ (డీడీ) కేసులు నమోదు చేశారు. గత మూడు నెలల్లోనే 13,933 మంది వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కారు. ఇందులో 13,188 మంది వాహనదారులపై చార్జ్‌షీట్లు నమోదు చేశారు. న్యాయస్థానాలు ఉల్లంఘనదారులకు రూ.2,87,20,600 జరిమానాలు విధించాయి. 824 మంది మందుబాబులకు 1 నుంచి 10 రోజుల వరకు జైలు శిక్ష విధించగా.. 227 మందిని రెండు రోజుల పాటు సోషల్ సర్వీస్ సేవలు అందించాలని ఆదేశించాయి. 99 మంది వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్ (డీఎల్)లు 2 నుంచి 6 నెలల పాటు రద్దు చేయాలని సంబంధిత రవాణా శాఖకు న్యాయమూర్తులు ఆదేశించారు.

ధనాధన్ రిచ్!

దేశంలోనే అత్యంత సంపన్న జిల్లా రంగారెడ్డి

- తలసరి ఆదాయం రూ.11.46 లక్షలు
- ఇది దేశ పీసీఐ కంటే 5 రెట్లు అధికం
- రూ.5.39 లక్షలతో హైదరాబాద్ 18వ స్థానం
- ఐటీ, ఫార్మా, రియల్టీ రంగాలతోనే ఈ అభివృద్ధి



దేశంలోని ప్రధాన జిల్లాల తలసరి ఆదాయం

జిల్లా	తలసరి ఆదాయం (రూ.లక్షల్లో)
రంగారెడ్డి	11.46
గుర్గావ్	9.05
బెంగళూరు	8.93
ముంబై	6.57
అహ్మదాబాద్	6.43
గాంధీనగర్	6.03
హైదరాబాద్	5.39
చెన్నై	5.20
ఎన్‌సీటీ ఢిల్లీ	5.01

సాక్షి, సిటీబ్యూరో: దేశంలోనే అత్యంత సంపన్న జిల్లాగా రంగారెడ్డి అవతరించింది. తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) ప్రకారం దేశంలోని 25 సంపన్న జిల్లాల్లో రంగారెడ్డికి తొలి స్థానం దక్కగా.. 18వ స్థానంలో హైదరాబాద్ నిలిచింది. జాతీయ తలసరి ఆదాయం (పీసీఐ) కంటే రంగారెడ్డి పీసీఐ 5 రెట్లు అధికంగా ఉంది. నేషనల్ పీసీఐ రూ.2.25 లక్షలుగా ఉండగా.. రంగారెడ్డి తలసరి ఆదాయం రూ.11.46 లక్షలు. ఇక, హైదరాబాద్ పీసీఐ రూ.5.39 లక్షలు.

శక్తిమంతమైన వాణిజ్య కేంద్రంగా..

పట్టణ, గ్రామీణ ప్రాంతాలతో మిళితమై ఉన్న రంగారెడ్డి జిల్లా వ్యవసాయ, ముడి పదార్థాల ఉత్పత్తులతో పాటు శక్తిమంతమైన వాణిజ్య కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఐటీ, ఫార్మా, తయారీ రంగాల కంపెనీలతో ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. దీంతో నివాస, వాణిజ్య సముదాయాల మార్కెట్‌కు డిమాండ్ ఏర్పడింది. సేవలు, ఆదాయం ఉత్పాదకత ఒక నిర్దిష్ట ప్రాంతంలో కేంద్రీకృతమై ఉండటంతో తలసరి ఆదాయ పరంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అంతరం చాలా ఎక్కువ ఉంది. అంతేకాకుండా హైదరాబాద్‌లో పాతబస్తీ, ముషీరాబాద్, అంబర్‌పేట వంటి రద్దీ ప్రాంతాలున్నాయి. దీంతో విశాలమైన, విలాసవంతమైన అవసరాల కోసం రంగారెడ్డి వైపు విస్తరించక తప్పని పరిస్థితి ఏర్పడింది. తలసరి ఆదాయం పెరుగుదలతో సంక్షేమ చర్యలు, ఉద్యోగ అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన పరంగా ఉపయుక్తమవుతుంది.

ఐటీ, రియల్టీలతో వృద్ధి..

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రియల్ ఎస్టేట్ రంగాలు రంగారెడ్డికి మణిహారంగా మారాయి. హైదరాబాద్‌లోని పశ్చిమ ప్రాంతంలో స్థలం కొరత, రద్దీ తదితర కారణాలతో స్థానిక ఐటీ, ఇతర సంస్థలు రంగారెడ్డి జిల్లా వైపు విస్తరిస్తున్నాయి. కొన్నేళ్లుగా స్థానిక ప్రభుత్వాలు కూడా డిఫెన్స్, ఫార్మా క్లస్టర్లు, తయారీ కేంద్రాలు వంటి కొత్త ప్రాజెక్ట్‌లను సైతం ఈ జిల్లా వైపే మళ్లించాయి. దీంతో స్థానికంగా భూములకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. భూలావాదేవీలు, తలసరి ఆదాయం పెరిగాయి. దీంతో హైదరాబాద్ కంటే ధనిక జిల్లాగా రంగారెడ్డి అభివృద్ధి చెందింది.

గాడితప్పిన పాలన!

- కనిపించని బల్దియా మార్కు ప్రగతి
- కమిషనర్లు తరచూ మారుతుండటమూ ఓ కారణమే

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది సమీపిస్తున్నా..



సాక్షి, సిటీబ్యూరో: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది సమీపిస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వచ్చే నెల డిసెంబర్ 7,8,9వ తేదీల్లో 'ప్రజాపాలన- ప్రజా విజయోత్సవం' పేరిట హుస్సేన్‌సాగర్ చుట్టూ ఉన్న నెక్లెస్ రోడ్, సెక్రటేరియట్, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో వేడుకలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. కానీ.. కోటిమందికి పైగా జనాభా ఉన్న జీహెచ్ఎంసీలో గత సంవత్సర కాలంలో చెప్పుకోదగిన పనులంటూ ఏమీ కనిపించడం లేదు. బల్దియా మార్కుగా ఏదీ లేకుండా పోయింది.

రెండో దశ పనులకు మోక్షమేదీ?

నగరంలోని ఆస్తుల గుర్తింపు కోసం జీఐఎస్‌తో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినా అది కుంటుతోంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు ఫేషియల్ అటెండెన్స్‌ను ప్రారంభించారు. ప్రజలకు సంబంధించి కొత్తగా కల్పించిన సదుపాయాలు కానీ, చేసిన అభివృద్ధి పనులు కానీ లేవు. గతంలో ఎస్సార్‌డీపీ కింద ఫ్లై ఓవర్లు, హెచ్ఆర్‌డీసీఎల్ కింద లింక్‌రోడ్లు, ఎస్ఎన్‌డీపీ కింద నాలాల అభివృద్ధి పనులు వంటివి జరిగాయి. ఆ పథకాల తొలిదశ పనులు పూర్తయ్యాయి. ఆ దశలో చేపట్టిన బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌ను ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా పథకాల కింద రెండో దశ పనులు ప్రారంభం కావాల్సి ఉంది. హైసిటీ ప్రాజెక్టులో భాగంగా వాటిని చేపట్టనున్నప్పటికీ పనులింకా ప్రారంభమే కాలేదు.

బదిలీల పర్వం..

అభివృద్ధి పనుల సంగతి అలా ఉండగా.. బల్దియాలో పాలన అస్తవ్యస్తంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఇద్దరు కమిషనర్లు మారారు. మూడో కమిషనర్ వచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేటప్పటికి కమిషనర్‌గా ఉన్న రోనాల్డ్ రాస్ ఏడాది కాలం కూడా కొనసాగకుండానే బదిలీ అయ్యారు. ఆయన అనంతరం కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలిదీ మూణ్నాళ్ల ముచ్చటే అయింది. ఇలంబర్తి వచ్చీ రాగానే ఝార్ఖండ్‌లో ఎన్నికల అబ్జర్వర్‌గా వెళ్లాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఏ పనీ సవ్యంగా ముందుకు సాగలేదు.

- వేలాదిమంది సిబ్బంది, వందల సంఖ్యలో ఉద్యోగులు, వివిధ విభాగాలున్న జీహెచ్ఎంసీలో పౌరులకు అవసరమైన వివిధ సేవలు అందించాల్సి ఉంది. చెత్త నుంచి దోమల దాకా పలు సమస్యలు ముసురుకున్నాయి. ప్రజావాణి ద్వారా అందుతున్న వివిధ ఫిర్యాదులు పరిష్కారం కావడం లేదు. నెలనెలా సిబ్బంది జీతాలకు ఇబ్బందుల పరిస్థితులు తప్పలేదు. వీటన్నింటినీ పరిష్కరిస్తూ తమదైన ముద్రతో పాలన మెరుగుపరిచేందుకు ఏ కమిషనర్‌కు కూడా తగిన సమయం లభించలేదు. స్వల్ప వ్యవధిలోనే కమిషనర్లు మారుతుండటంతో ఉద్యోగులు, సిబ్బందిపై నియంత్రణ లేకుండా పోయింది. పాలన గాడి తప్పి అస్తవ్యస్తంగా మారింది.

ఇక విధుల్లో ఇలంబర్తి..

ఝార్ఖండ్ ఎన్నికలు ముగియడంతో సోమవారం నుంచి కమిషనర్ ఇలంబర్తి ఇక జీహెచ్ఎంసీ విధుల్లో నిమగ్నం కానున్నారు. తొలుత వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ముసాయిదా బడ్జెట్‌కు తుది రూపం ఇవ్వాల్సి ఉంది. ఝార్ఖండ్‌లో ఉన్నప్పుడు సైతం ఆయన వర్చువల్‌గానే వివిధ పనులను పర్యవేక్షిస్తూ అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీచేసినప్పటికీ.. అన్నీ చక్కదిద్దేందుకు సమయం పట్టనుంది.

కొండ పోచమ్మా.. మల్లన్న సాగరా?

- ఏ ప్రాజెక్టు నుంచి నీళ్లు తీసుకురావాలనే దానిపై మల్లగుల్లాలు
- సమగ్ర నివేదిక రూపకల్పనకు ముఖ్యమంత్రి ఆదేశాలు
- డిసెంబర్ 1 వరకు టెండరు ప్రక్రియకు నిర్ణయం
- నగరానికి గోదావరి నీటి తరలింపుపై రేవంత్‌రెడ్డి సమీక్ష



మరో 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపుపై తర్జన భర్జన

సాక్షి, సిటీబ్యూరో: నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం మరో 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపుపై తర్జన భర్జన కొనసాగుతోంది. కొండ పోచమ్మ సాగర్ నుంచా? మల్లన్న సాగర్ నుంచా? అనే విషయంపై సర్కారు మల్లాగుల్లాలు పడుతోంది. శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో గోదావరి జలాల తరలింపుపై సమీక్ష నిర్వహించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం? నీటి లభ్యత? తదితర అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. డిసెంబర్ 1 నాటికి టెండర్ల ప్రక్రియకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గోదావరి జలాల్లో హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 30 టీఎంసీల నీటి కేటాయింపులుండగా, ప్రస్తుతం శ్రీపాద ఎల్లంపల్లి నుంచి 10 టీఎంసీలను తరలిస్తున్నారు. మరో 20 టీఎంసీలు తరలించేందుకు అవకాశం ఉంది. రోజురోజూకూ తాగునీటి అవసరాలు పెరుగుతుండడంతో గోదావరి తాగునీటి సరఫరా ప్రాజెక్టు రెండో దశను చేపట్టేందుకు జలమండలి సిద్ధమైంది. తాజాగా గోదావరి జలాలు ఎక్కడి నుంచి తరలించాలన్నదే ప్రశ్నార్థకంగా మారింది.

అయిదేళ్ల క్రితమే కొండ పోచమ్మ..

అయిదేళ్ల క్రితం కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో రెండో అతిపెద్ద జలాశయమైన కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు నీటి తరలింపునకు ప్రణాళిక సిద్ధమైంది. అక్కడి నుంచి 20 టీఎంసీలు నగరానికి తీసుకు రావాలని భావించారు. వాస్తవానికి కేశవాపూర్ వద్ద 5 టీఎంసీలతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించి పంపింగ్ ద్వారా నీటిని తీసుకొని శుద్ధి చేసి నగరానికి తీసుకురావాలన్నది తొలి ప్రణాళిక. ఈ ప్రాజెక్టుకు రూ.5 వేల కోట్లు వ్యయమవుతుందని భావించారు. భూసేకరణ, పనుల్లో జాప్యం.. ఇతరత్రా కారణాలతో కేశవాపూర్ జలాశయం అర్ధాంతరంగా ఆగిపోవడంతో కొండ పోచమ్మ నుంచి నేరుగా నీటిని తీసుకొనేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

ప్రణాళిక ఇలా..

- కొండపోచమ్మ సాగర్ నుంచి 3,600 ఎంఎం దయా సామర్థ్యంతో సమాంతరంగా 18 కి.మీ. మేర రెండు గొట్టపు మార్గాలు నిర్మించి కేశవాపూర్ రిజర్వాయర్‌ను నీటితో నింపాలి. దీనికి మొత్తం 3,800 ఎకరాల భూమి అవసరం. 600 ఎకరాల మేర ఉన్న పట్టా భూముల సేకరణ కొంత సంక్లిష్టంగా మారడంతో రిజర్వాయర్ సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు తగ్గించారు.
- కొండపోచమ్మ నుంచి కేశవపూర్ రిజర్వాయర్‌కు పైపులు అనుసంధానం చేస్తూనే తాత్కాలికంగా నగరానికి నీటిని తరలించవచ్చని భావించింది. తొలుత 10 కి.మీ. దూరంలో నీటి శుద్ధి కేంద్రం, క్లియర్ వాటర్ రిజర్వాయర్ నిర్మించి పైపులను అనుసంధానించి అక్కడి నుంచి 10 కి.మీ. మేర భారీ పైపులు నిర్మించి అవుటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్)లోని కండ్లకోయ వద్ద రింగ్ మెయిన్‌కు (భారీ పైపులైన్) కలపాలని ప్రతిపాదించారు. ఒకవేళ కొండపోచమ్మలో సరిపడా నీళ్లు లేకపోయినా పైన మల్లన్నసాగర్ నుంచి తరలించవచ్చని భావించారు. కేశవాపూర్ రిజర్వాయర్ కాకుండా నీటి శుద్ధి కేంద్రం, పైపులు, మోటార్లు, పంపుల కోసం దాదాపు రూ.1221 కోట్లు ఖర్చవుతుందని జలమండలి అంచనా వేసింది. ప్రతిపాదనలు పెండింగ్‌లో పడిపోయాయి.


కొండపోచమ్మ సాగర్ (ఫైల్)


మల్లన్న సాగర్ (ఫైల్)

4 నెలల క్రితం తెరపైకి మల్లన్నసాగర్

- మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను మళ్లించాలన్న ప్రతిపాదనలు ఇటీవల తెరపైకి వచ్చాయి. తొలుత కొండపోచమ్మ రిజర్వాయర్ నుంచి అనుకున్నా.. దాని నిల్వ సామర్థ్యం 15 టీఎంసీలు కావడంతో, 50 టీఎంసీల సామర్థ్యమున్న మల్లన్న సాగర్‌పై దృష్టి సారించారు. నాలుగు నెలల క్రితం మల్లన్న సాగర్ నుంచి జలాల తరలింపునకు రాష్ట్ర మంత్రి వర్గం పచ్చ జెండా ఊపింది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను శామీర్‌పేట ఘన్‌పూర్, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించే జలమండలి ప్రతిపాదనలకు ఆమోదించింది. మొత్తం మీద 15 టీఎంసీలను తరలించి, అందులో 10 టీఎంసీలను శుద్ధి చేసి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించారు. మిగతా 5 టీఎంసీలను నేరుగా జంట జలాశయాలకు తరలించి అక్కడి నుంచి మూసీలో వదిలి పెట్టనున్నారు.
- గోదావరి తాగునీటి సరఫరా పథకం-2ను సుమారు రూ.5,560 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టాలని జలమండలి ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను వ్యాప్కోస్ సంస్థ సిద్ధం చేసింది. ఇందులో భాగంగా మల్లన్న సాగర్ నుంచి శామీర్‌పేట సమీపంలోని ఘన్‌పూర్ వరకు 3,600 ఎంఎం వ్యాసం కలిగిన భారీ పైపులైన్ ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఒక పైపులైన్ నగర తాగునీటి అవసరాల కోసం మరో పైపులైన్ జంట జలాశయాలకు నిర్మిస్తారు. 24 నెలల కాల పరిమితిలో పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు. ఘన్‌పూర్ మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు మళ్లించిన నీటిని శుద్ధి చేసేందుకు ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అక్కడి నుంచి 2400 ఎంఎం వ్యాసం కలిగిన పైపులైన్ ద్వారా 10 టీఎంసీల నీటిని నేరుగా హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. మిగిలిన 5 టీఎంసీలను హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు మళ్లిస్తారు. రెండు రిజర్వాయర్‌ల మధ్య ఇంటర్ కనెక్టివిటీ ఏర్పాట్లు చేస్తారు. ఇక్కడా రెండు నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మిస్తారు. ఇందులో 2.5 టీఎంసీలను దశల వారీగా మూసీలోకి వదిలేలా చర్యలు తీసుకోనున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్ రికవరీ బ్రాంచి-1 (కోడ్-05172), రెండవ అంతస్తు, టీఎస్ఆర్టీసి కమ్యూటర్ ఎమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ - 500095, తెలంగాణ రాష్ట్రం. ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **ఋణగ్రహీతలు: శ్రీ ఈలపోలు వరప్రసాద్, తండ్రి : శ్రీ ఇ. సూర్యారావు మరియు శ్రీమతి ఈలపోలు సత్య భారతి, భర్త : శ్రీ ఈలపోలు వరప్రసాద్,** ఐరువురి నివాసం : డి.నెం.9-93/11, పిఎస్ఆర్ కాలనీ, సంగారెడ్డి - 502 307, మెదక్ జిల్లా., వేరొక చిరునామా : డి.నెం.9-85/2, విద్యా నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామం, సంగారెడ్డి - 502307, మెదక్ జిల్లా., వారి నుండి రావల్సిన బకాయి **తేది.22.11.2024** నాటికి **రూ.2,36,67,274/-** (అక్షరాల రెండు కోట్ల ముప్పై ఆరు లక్షల అరవై ఏడు వేల రెండు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.23-11-2024** నుండి తదుపరి వడ్డీ మరియు వ్యయాలు మొదలగునవి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారియైన సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **భౌతిక స్వాధీనత** చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **తేది. 16-12-2024** న **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై విక్రయించబడును.

ఆస్తి ఐడీ - **SBIN778382042960**:- తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలం & టౌన్, పోతిరెడ్డిపల్లి గ్రామం, విద్యా నగర్, రోడ్ నెం.3 వద్ద సర్వే నెం.130/అ,ఇ, ప్లాట్ నెం.13/ఏ లోని 222 చ॥గ॥లు లేదా 185.61 చ॥మీ॥లు, ఇంటి విస్తీర్ణం 116.27 చ॥గ॥లు లేదా 97.2 చ॥మీ॥ల ఖాళీ స్థలానికి ఆనుకొని చుట్టూ ఒకే ప్రహరీ గోడతో గల మొత్తం 388.27 చ॥గ॥లు లేదా 282.81 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఇంటి నెం.9-85/2తో గల నివాస ఇంటి యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.21103/2013, తేది.06.12.2013 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం.16138/2015, తేది.08.09.2015 మరియు సేల్ డీడ్ నెం.19293/2014, తేది.11.12.2014 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం.16136/2015, తేది.08.09.2015, సంగారెడ్డి జెఎస్ఆర్‌ఓ ప్రకారం శ్రీ ఈలపోలు వరప్రసాద్, తండ్రి : శ్రీ ఇ. సూర్యారావు & శ్రీమతి ఇ. సత్య భారతి, భర్త : ఇ. వరప్రసాద్ గార్ల పేరున కలదు. **హద్దులు : తూర్పు :** సుధాకర్ రెడ్డి గారి ప్లాట్ నెం.13/బి, **దక్షిణం :** 24' అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.14, **ఉత్తరం :** ప్లాట్ నెం.13 (ఉత్తరం - దక్షిణం : 45.1/2 అ॥లు మరియు తూర్పు-పడమర:67 అ॥లు). **Google Maps:17.590458N, 78.081705E**

రిజర్వు ధర: రూ.2,40,00,000/- ధరావత్తు: రూ.24,00,000/- బిడ్ పెంపుదల: రూ.1,00,000/-
ఇ-వేలం తేదీ మరియు సమయం: 16-12-2024, మ॥ 12.00 గం॥ల నుండి మ॥ 03.00 గం॥ వరకు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది.26.11.2024 నుండి 13.12.2024 వరకు, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

1. అధీకృత అధికారి వద్ద గల సమాచారం & వివరముల ప్రకారం సదరు ఆస్తి పై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. అయినను ఆసక్తిగల బిడ్డర్లు స్వయంగా ఎన్‌కంబరెన్స్‌లు, వేలం వేయు ఆస్తి యొక్క టైటిల్ & క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలు/ ఆస్తికి సంబంధించిన వాటి గురించి బిడ్ సమర్పణకు ముందు తెలుసుకోవలెను. ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు, నియమాలకు ఆసక్తిగల బిడ్డర్లు **అధీకృత అధికారి, శ్రీ డి.జి. సురేష్ ఆత్రేయ, 9440201771, 73866 23173** మరియు **బ్యాంక్ అప్రూవ్డ్ సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance** యొక్క వెబ్‌పోర్టల్ : https://www.ebkray.in నందు సంప్రదించవచ్చును. ఆసక్తి గల బిడ్డర్లు తాము ఇ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారని మరియు ఇ-వేలం తేదీకి ముందు https://www.ebkray.in లో ఇవ్వబడిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వ్యాలెట్‌లో ముందుగా డిపాజిట్ చేశారని నిర్ధారించుకోవాలి. 2. ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐదీలీ ఛార్జీలు, ఫీజు వంటివి మరియు చట్టబద్దమైనఇతర స్టాటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వంటివి కొనుగోలు దారే భరించవలెను. 3. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడీ & పాస్‌వర్డ్ రూపొందించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ డాక్యుమెంట్‌ను సమర్పించడం, ట్రైనింగ్/ప్రదర్శన, ఆన్‌లైన్ బిడ్డింగ్‌పై నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం కొరకు https://www.ebkray.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చును. బ్యాంకింగ్ ప్రక్రియలో అది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిని సాధ్యమైనంత త్వరగా జమ చేయవలెనని సూచించబడినది. 4. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెం. విధిగా నమోదు చేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును). 5. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క వెబ్‌సైట్ https://www.sbi.co.in (or) https://www.ebkray.in. లింక్‌లో సంప్రదించండి.

తేది: 22-11-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్, SBI, SARB-1, కోఠి, హైదరాబాద్

ప్రపంచ ఆక్యుపంక్చర్ దినోత్సవం

HOLISTIC HEALTH MERIDIAN MULTI SPECIALITY ACUPUNCTURE PHYSIOTHERAPY CENTRE
Tel : 9581008041, 040-66736780, 66206117,
e-mail : nsudhiracudoc@yahoo.com



Dr. P.B. LOHIYA
World renowned Acupuncture Expert & Chairman, Indian Academy of Acupuncture, Visiting Professor in China, Germany etc...



Dr. NELAPATLA SUDHIR
MBBS, MD - Acupuncture.

ఆక్యుప్రెషర్ అనేది మందులు ఉపయోగించని చికిత్సా విధానం. ఇది చాలా సురక్షితం మరియు ప్రభావవంతమైనది. దీనిని ఎన్నో రకాల తీవ్రమైన, దీర్ఘకాలిక వ్యాధులలో ఉపయోగించవచ్చు. ఈ చికిత్స అందరికీ అందుబాటు ధరలో ఉండటం వలన రోజురోజుకు దీనికి డిమాండ్ పెరుగుతోంది. అంతేకాకుండా వివిధ రకాల వ్యాధులలో వస్తున్న ఫలితాలు కూడా మరో కారణం. సర్వైకల్ నొప్పి, నడుమునొప్పి, డిస్క్ సమస్యలు, సయాటికా మరియు మైగ్రేన్‌తో సహా అన్ని రకాల తలనొప్పులకు ఆక్యుప్రెషర్‌తో చికిత్స చేయవచ్చు. భుజంనొప్పి & తుంటి కీళ్ళ నొప్పివంటి A-వాస్కులర్ న్యూరోసిస్ (AVN), ఆస్టియో - ఆర్థ్రైటిస్ మరియు రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌తో సహా కీళ్ళనొప్పులలో ఫలితాలు బాగా ఉంటాయి. దీనికి కారణం ఈ చికిత్సలో వ్యాధి యొక్క మూల కారణం సరిచేయబడుతుంది.

అలర్జీ, సైనసైటిస్ మరియు బ్రాంకియల్ ఆస్తమాలకు మేము ప్రభావంతమైన దీర్ఘకాలం ఫలితాలు ఇవ్వగల చికిత్సనందిస్తాము. ఫేసియల్ పాల్సీ, హెమిప్లెజియా మరియు పారాప్లెజియా వంటి పెరాలసిస్ వ్యాధులలో హామీనివ్వగల ఫలితాలు అందిస్తాయి. నయంచేయలేని వ్యాధులు అనగా పార్కిన్సన్స్ వ్యాధి, మస్క్యులర్ డిస్ట్రోఫీ, సెరిబ్రల్ పాల్సీ, మెంటల్ రిటార్డేషన్, MND, ఐసిటీ మరియు దృష్టి సంబంధ సమస్యలలో ఇటీవలి కాలంలో ఆక్యుప్రెషర్ అద్భుత ఫలితాలను ఇస్తోంది.

ప్రపంచ ప్రఖ్యాత ఆక్యుపంక్చరిస్ట్
ప్రొఫెసర్ సర్ డా॥ పి.బి. లోహియా గారు
డా॥ నేలపట్ల సుధీర్స్ హోలిస్టిక్ హెల్త్ మెరిడియన్
గోల్కొండ క్రాస్ రోడ్స్, మారుతి నెక్సస్ ఎదుటి లేన్,
పిల్లర్ నం. 1082, ముషీరాబాద్, హైదరాబాద్. వద్ద
25, 26 నవంబర్ 2024న
కన్సల్టేషన్ కోసం అందుబాటులో ఉంటారు.
సంప్రదించుటకు : 9581008041, 9849619559.

నిలోఫర్‌లో పసికందు కిడ్నాప్

బుర్ఖాలో వచ్చి..ఆటో ఎక్కి పరార్ • డిశ్చార్జి ఇంటికి వెళ్లే సమయంలో ఘటన • నాంపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లి



కిడ్నాప్ అయిన పసికందు

నాంపల్లి: నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిలోఫర్ ఆస్పత్రి వద్ద ఓ పసికందు కిడ్నాప్‌కు గురైంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..జహీరాబాద్‌కు చెందిన హసీనాబేగం, గఫార్ దంపతులకు నెల రోజుల క్రితం ఒక మగ శిశువు జన్మించారు. శిశువుకు పచ్చ కామెర్ల వ్యాధి సోకింది. దీంతో బాబును నిలోఫర్ ఆసుపత్రిలో చేర్పించారు. వ్యాధి నుంచి కోలుకున్న శిశువును శనివారం డిశ్చార్జ్ చేశారు. డిశ్చార్జ్ అయ్యాక శిశువు తల్లి, శిశువు అమ్మమ్మ పైఅంతస్తులోని వార్డు నుంచి కిందకు చేరుకున్నారు. మందులు తీసుకునేందుకు తల్లి కౌంటర్ వద్దకు వెళ్లింది. ఆ సమయంలో శిశువు అమ్మమ్మ చేతిలో ఉంది. ఇదే సమయంలో బుర్ఖా ధరించిన ఓ మహిళ అక్కడకు చేరుకుంది. తాను ఆసుపత్రి సిబ్బంది అని మాయమాటలు చెప్పి..వృద్ధురాలి చేతిలో ఉన్న శిశువును తీసుకుంది. కాసేపు ఎత్తుకుని మాట్లాడిస్తున్నట్లు నటిస్తూ రోగులు ఉన్న గుంపులోకి వెళ్లింది. అక్కడ నుంచి నిష్క్రమించిన ఆ మహిళ మళ్లీ కనిపించలేదు. దీంతో తల్లి, బంధువులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. శిశువు ఆచూకీ కోసం ఆసుపత్రి ప్రాంగణమంతా తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. చివరకు చేసేదేమి లేక నాంపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వెంటనే పోలీసులు సీసీ ఫుటేజీ పరిశీలించారు. ఆసుపత్రి నుంచి శిశువును ఎత్తుకొని బయటకు వెళ్లిన మహిళ బుర్ఖాలో వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఆటోలో వెళ్లిన మహిళ కొంతదూరం వెళ్లాక ఆటో దిగి మరో ద్విచక్ర వాహనాన్ని ఎక్కి పారిపోయింది.

నమ్మించి నగరానికి తీసుకొచ్చి..

నగల కోసం తోటి కార్మికురాలిని హత్య చేసిన మహిళ
- బాన్సువాడ నుంచి నగరానికి తీసుకువచ్చి ఘాతుకం
- బస్సు టికెట్ ఆధారంగా నిందితురాలి గుర్తింపు..



వివరాలు వెల్లడిస్తున్న మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి

దుండిగల్: తనతో పాటు పనిచేసే కార్మికురాలిని నమ్మించి నగరానికి తీసుకువచ్చింది. ఒంటిపై ఉన్న నగలను కాజేసేందుకు కుట్ర పన్నింది. కల్లు తాగించి పక్కా ప్రణాళికతో హత్య చేసి నగలతో ఉడాయించిన ఓ మహిళను దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, పేట్‌బషీరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి విలేకరులకు వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ, సంగమేశ్వర కాలనీకి చెందిన అంజమ్మ(44), బుసిబోయిన గంగమణి (40)లు కుటుంబ సభ్యులతో జీవిస్తూ కూలి పనులు చేసుకుంటున్నారు. కాగా అంజమ్మ ఒంటిపై ఉన్న నగలపై కన్నేసిన గంగమణి హైదరాబాద్‌లో తమ బంధువులు ఉన్నారని, వారిని కలిసి వద్దామని నమ్మబలికించింది. ఈ నెల 13వ తేదిన బాన్సువాడ నుంచి ఆర్టీసీ బస్సులో గండిమైసమ్మ చౌరస్తాకు వచ్చారు. చౌరస్తాలోని కల్లు కాంపౌండ్‌లో ఇద్దరు కల్లు తాగారు. అనంతరం అక్కడి నుంచి నడుచుకుంటూ బావర్చి హోటల్ వెనుక ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి వెళ్లారు.

కింద పడేసి రాయితో బాది..

అప్పటికే మత్తులో ఉన్న అంజమ్మను గంగమణి కాళ్లతో తన్నడంతో కిందపడిపోయింది. ఆమెపై కూర్చుని తీవ్రంగా కొట్టి రాయితో దాడి చేయడంతో అంజమ్మ చనిపోయింది. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న బంగారు పుస్తెల తాడు, వెండి నగలను తీసుకుని అక్కడి నుంచి నేరుగా స్వగ్రామానికి వెళ్లిపోయింది.

పట్టించిన ఆర్టీసి బస్సు టికెట్..

14వ తేదీన స్థానికులు గుర్తు తెలియని మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలంలో ఆర్టీసీ బస్సు జీరో టికెట్ లభించింది. దాన్ని ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిజామాబాద్ నుంచి బస్సులో వచ్చినట్లు గుర్తించారు. దీంతో వెంటనే బోధన్, బాన్సువాడ, నర్సాపూర్ ప్రాంతాల్లో బస్సు ఎక్కే సమయాల్లో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. బాన్సువాడలో ఇద్దరు మహిళలు బస్సు ఎక్కే సమయంలో రికార్డైన చిత్రాలు..గండిమైసమ్మ చౌరస్తా నుంచి నడుచుకుంటూ వెళ్లిన ఫుటేజీ సరిపోవడంతో ఆ దిశగా దర్యాప్తు కొనసాగించారు. గంగమణిని అదుపులోకి తీసుకుని విచారించడంతో చేసిన నేరాన్ని ఒప్పుకుంది. దీంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి సొత్తును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. నిందితురాలిపై బాన్సువాడలో మూడు దొంగతనాల కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన దుండిగల్ ఇన్‌స్పెక్టర్ పి.సతీష్, డిఐ బి.సతీష్, ఎస్ఐలు శంకర్, రామ్మోహన్‌రెడ్డి, ఇతర సిబ్బందిని డీసీపీ అభినందించారు.

ఇంటర్ విద్యార్థి అనుమానాస్పద మృతి



కౌశిక్ రాఘవ (ఫైల్)

మియాపూర్: మియాపూర్ పరిధి మాతృశ్రీనగర్ కాలనీలోని ఓ కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. బాధితులు, పోలీసులు తెల్పిన మేరకు..షాద్‌నగర్‌కు చెందిన గొరిశెట్టి శ్రీనివాస్, మాధవి దంపతుల కుమారుడు కౌశిక్ రాఘవ (17) ఈ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ఫస్టియర్ చదువుతూ కళాశాల హాస్టల్‌లో ఉంటున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే కౌశిక్ శుక్రవారం రాత్రి 10 గంటలకు స్టడీ అవర్ పూర్తిచేసుకుని స్నేహితులతో కలిసి గదికి వెళ్లాడు. అక్కడ 11 గంటల వరకు స్నేహితులతో కలిసి గేమ్స్ ఆడుకున్నారు. ఆ తర్వాత నిద్రించేందుకు ఎవరి గదికి వారు వెళ్లిపోయారు. 10వ తరగతి స్నేహితులను మిస్ అవుతున్నానని, వారు ఇప్పుడు తనతో మాట్లాడడం లేదని స్నేహితుడు ఫరూఖ్‌తో చెబుతూ బాధపడ్డాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం 5:15 గంటల ప్రాంతంలో ప్రతిరోజు మాదిరిగానే కళాశాల వార్డెన్ విద్యార్థులను నిద్ర లేపుతుండగా 238 నంబర్ గదిలో రాఘవ బెడ్‌పై మెడకు తాడుతో పడి ఉన్నాడు. వెంటనే కళాశాల సిబ్బంది దగ్గర్లో ఉన్న ల్యాండ్ మార్క్ ఆసుపత్రికి ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్లారు. అక్కడి డాక్టర్లు పరిశీలించి విద్యార్థి మృతి చెందాడని తెలిపారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి గాంధీ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. కళాశాల నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే కౌశిక్ మృతి చెందాడని, కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, మాకు న్యాయం చేయాలని విద్యార్థి తల్లి మాధవి మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్ ఆత్మహత్య చేసుకోలేదన్నారు. మృతిపై అనుమానం ఉందని పేర్కొన్నారు. కాగా కళాశాల ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి చెందాడని ఆరోపించారు.

సర్వే వివరాలు అందించిన సీఎస్



బంజారాహిల్స్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య సమగ్ర కుల సర్వేలో సీఎస్ శాంతికుమారి తన కుటుంబ వివరాలు అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్ రోడ్డునంబర్-72లోని ప్రశాసన్‌నగర్‌లో నివసించే శాంతికుమారి నివాసానికి సర్కిల్-18 డీసీ ప్రశాంతి, ఎన్యుమరేటర్లు నీరజ, సాయి శ్రీనివాస్ వెళ్లారు. సీఎస్ నుంచి సమగ్ర సర్వే వివరాలు నమోదు చేశారు.

కంపెనీ బాత్‌రూమ్‌లో ఉరేసుకుని టెకీ ఆత్మహత్య

గచ్చిబౌలి: పని చేస్తున్న కంపెనీలోని బాత్ రూమ్‌లో మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. తోటి ఉద్యోగులు కాపాడేందుకు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంటుంది. ఇన్‌స్పెక్టర్ హబీబుల్లాఖాన్ తెలిపిన ప్రకారం..లేబర్ కాంట్రాక్టర్‌గా పని చేసే మాధవినగర్ బోయినపల్లికి చెందిన మామిళ్ల గంగారం కూతురు భాగ్యలక్ష్మి (26) గచ్చిబౌలి డీఎల్ఎఫ్‌లోని కాగ్నిజెంట్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తోంది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు కంపెనీలో డ్యూటీకి వచ్చింది. రాత్రి 11 గంటల సమయంలో బాత్ రూమ్‌కు వెళ్లింది. అర్ధరాత్రి 12 అయినా రాకపోవడంతో అనుమానం వచ్చిన తోటి ఉద్యోగులు బాత్‌రూమ్ లోపల ఉన్నట్లు గుర్తించారు. తలుపులు తీసి చూడగా బెల్టుతో పైపునకు ఉరి వేసుకొని ఉండటంతో వెంటనే బయటకు తీసుకు వచ్చారు. ఆ సమయంలో పల్స్ ఉండడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందారు. మృతదేహానికి ఉస్మానియా ఆస్పత్రికిలో పోస్టుమార్టం నిర్వహించి కుటంబ సభ్యులకు అప్పగించారు. వ్యక్తి గత కారణాల వల్లే ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీలోను ఒక్కతే నడుచుకుంటూ బాత్ రూమ్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఆత్మహత్యకు ముందు తన సోదరుడితో మాట్లాడినట్లు సమాచారం. భాగ్యలక్ష్మికి పెళ్లి చేసేందుకు కొద్ది రోజులుగా కుటంబ సభ్యులు పెళ్లి సంబంధాలు చూస్తున్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్ఫూర్తిదాయకం..విజయభారతి జీవితం



'విజయగాథ'ను ఆవిష్కరిస్తున్న మాధవరావు తదితరులు

నాంపల్లి: ప్రముఖ రచయిత్రి, దివంగత విజయ భారతి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు పేర్కొన్నారు. బొజ్జా తారకం ట్రస్ట్, బోయి విజయ భారతి స్మారక సంచిక కమిటీ సంస్థల సంయుక్త నిర్వహణలో శనివారం రాత్రి నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో డాక్టర్ విజయ భారతి ఆత్మకథ 'విజయ గాథ', స్మారక సంచిక 'నిశ్శబ్ద విప్లవ తరంగిణి' గ్రంథాల ఆవిష్కరణ సభ జరిగింది. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె.లింగయ్య అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా మాధవరావు హాజరై విజయ గాథ సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. స్వీయ వ్యక్తిత్వంతో ఎదిగిన మహిళ విజయ భారతి అని కొనియాడారు. నిశ్శబ్ద విప్లవ తరంగిణి ప్రత్యేక సంచికను ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ రమా మెల్కోటే ఆవిష్కరించి ప్రసంగిస్తూ..విజయ భారతి సాహిత్యం స్త్రీ అంశాలతో కూడుకున్నదైనప్పటికీ ఆమెను స్త్రీవాద రచయిత్రిగా పేర్కొనలేమని అన్నారు. సిటీ కళాశాల తెలుగు శాఖ అధిపతి ఆచార్య కోయి కోటేశ్వరరావు, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సుధారాణి గ్రంథాలను పరిచయం చేశారు. దళిత స్త్రీ శక్తి నాయకురాలు ఝాన్సీ స్వాగతం పలికారు. కె.సజయ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య, పత్రికా సంపాదకులు సతీష్ చందర్ పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ Wisdom College For Creativity Admissions open for Fashion Design, Graphic Design and Interior Design Contact: 9063653399, 9100886666 Address: 213, 2nd Floor, Manjeera Majestic Commercial, KPHB [SCA24000684]

ADMISSIONS

■ Admission for guidence ఇంటర్, డిగ్రీ, పీజి, B.Tech, LLB, B.Sc, అగ్రి, GNM, BHMS, BAMS, BNYS, BPT, D.ఫాం, B.ఫాం. 9494903629, 7660043034 కొన్ని సీట్లు మాత్రమే. [W-1239947]

Real Estate

■ గుంటూరు సిటీలో గోరంట్ల, లాం, JKC రోడ్, ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 9948779955 [G-9386]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft రేట్లతో (1499-1799) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా పర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతి తక్కువ సమయంలో నిర్మిస్తాం. ఫోన్: 9676804219 [HA-99056]

■ 100% వాస్తు, క్వాలిటీ మెటీరియల్స్‌తో తక్కువ Sft రేట్లలో, ఇంజినీర్ల పర్యవేక్షణలో తక్కువ సమయంలో ఇల్లు కట్టి ఇవ్వబడును. ఫోన్: 8333030667 [SCA24000683]

HOUSE FOR SALE

■ హయత్‌నగర్, మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 చ॥గ॥ S/F 1600 SFT కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. త్రాగునీరు, డ్రైనేజ్ కూడా కలదు. కేవలం 95L. 9849688626 [HA-2961]

■ House for sale G+3 North, South roads 160 sqyds Rental 1 Lakh, Rate 2cr, 2km from Highway Kukatpally. Ph: 9440061631 [HA-33319]

■ MEERPET NANDIHILLS Near Bus Stop HOUSE FOR SALE 207 YARDS Narth Face 2BHK Ground Floor. 9885202404 [SCA24000679]

■ Turkayamjal, W/F, New G+1 House (2800 S.ft) Sale in 167 Sq.yards. DLR Colony, Rs. 1.20 Cr. ✆ 92465 44211 / 83415 96786 [B-4711]

FLAT FOR SALE
- 2BHK, 936 Sq.ft,
- 43.5 sq.yards UDS,
- Car Parking, North Face
- Flat No: 302,
- Simhadri Tower's At Madhavi Nagar, KPHB
- Two sides 30' Roads

Ph: 9666391787
Timings: 10Am to 7:00p.m.

LAND FOR SALE

■ మన ఊరు రెసిడెన్షియల్ ప్లాట్లు DTCP & RERA అప్రూవ్డ్ లేఅవుట్ వెంచర్ నందు అన్ని డెవలప్‌మెంట్స్‌తో నారాయణఖేడ్ నందు చ॥గ॥ 4,500కు అవుట్ రేట్‌లో అమ్మబడును. ఫోన్: 7032715283 [HA-897]

■ ప్రకాశం జిల్లా అద్దంకి టౌన్‌కి 8కి.మీ దగ్గరలో హైదరాబాద్-చెన్నై మరియు బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ హైవేకి చేరువలో అద్దంకి-దర్శి హైవేకి ఆనుకొని 100 ఎకరాలు మొత్తంగా గాని, 10ఎకరం, 20ఎకరం, 50ఎకరంగా మరియు ఫామ్ హౌస్‌కి గజం రూ.600కే, 1200గ, 2400గ, 5000గ ప్లాట్లు అమ్మకానికి కలవు. 9177297235, 9886194544, 9111879555, 9553453680 [G-782880]

■ Maheshwaram (Ai City), R1 Zone, 605 Sq.yds (5 Guntas), Well-Developed Farm Plots, BT Road face, Spot Regt. MS Reddy: 9966415599 [HA-5034]

LEASE / RENT

■ 3000 Sft Shed Back side SANGAM HOTEL Vijayawada Highway Hayathnagar. Ph: 9491826727 [SCA24000668]

PLOT FOR SALE

■ 2 లక్షలకే 121 గజాలు EMI 6 వేలు X 30 నెలలు. పదిలో ఒకరికి ప్లాటు ఫ్రీ. బుకింగ్ 30 వేలు. యాదగిరిగుట్ట, నారాయణఖేడ్. ఫోన్: 9128245456 [SCA24000697]

■ కేవలం 2 లక్షలు 121 గ.ప్లాటు, డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని & అంజీరా చెట్లు @ నారాయణఖేడ్. 6300688867 [SCA24000676]

■ GHMC Open VILLA PLOTS for SALE in CITY LIMITS with BANK Loans near LB Nagar. Call: 9491400123 [HA-99094]

Services

SHARES

■ ట్రేడింగ్ Free: ట్రైనింగ్ & 0 కమీషన్స్ డీమాట్ అకౌంట్ & 70% విన్నింగ్ సిగ్నల్స్ ప్రొవైడ్ చేయబడును. వివరములకు సంప్రదించండి. ఫోన్: 9849486503, 9676595836 [SCA24000698]

PLOT FOR SALE
VIVEKANANDA NAGAR COLONY, KUKATPALLY
Adjacent 1 Acre Vinayak park
150 Sq. YARD'S, 30x45 FEET
EAST & WEST Facing Roads
Ph: 96663 91787
TIMINGS: 10am to 7pm only

SHOP FOR SALE

■ Pharmacy for Sale for Rs - 8 Lakhs @ Bandlaguda Jagir, Phone. No: 8099112121. [HA-06380]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్:9100329739 [800517]

BUSINESS OFFER

■ ధాన్యం ధాన్యం,బియ్యం బియ్యం!డైలీ అధిక మొత్తంలో కొంటాం, మాది అతిపెద్ద రైస్ & ఫుడ్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్, ధాన్యం & రైస్ వ్యాపారస్తులు &మక్కలు,పల్లీలు&ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్‌మిల్లర్లు,మీడియేటర్స్ డైరెక్ట్.8008251356 [HA-2425]

■ సింగిల్/రీసెంట్ డాక్యుమెంట్, కన్‌స్ట్రక్షన్, హోమ్, మోర్టిగేజ్, టేక్ ఓవర్ లోన్స్ 40 Sqyds to 150 Sqyds వరకు without Plan & ఎడ్యుకేషన్, ఓల్డ్ కార్స్, బిజినెస్ లోన్స్ ఇప్పించబడును. 7396226332 [H-783079]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618 [H-796650]

CHITS

■ Commitment Available Long & Short term 1 Lakh to 1 Crore chits. For immediate lifting vacant chits Available. Ph: 9494813069 [HA-3765]

INSURANCE

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747 [HA-14733]

HEALTH CARE

■ లేడీస్! ఫిజికల్ ఫిట్‌నెస్, ఒబేసిటీ, వెయిట్ గేన్, స్ట్రెస్ రిలీఫ్, బాడీ & జాయింట్ పెయిన్స్, డైట్ మేనేజ్‌మెంట్ వర్కౌట్. పర్సనల్ ట్రైనర్. Ph: 9346931006 [HA-14765]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Firoz Ramzanali Lalani S/o Ramzanali Hasanali Lalani R/o. H No.1-7-361 to 377/117, C Block, Ground Floor, Park Lane, Secunderabad, Hyd, TS. have changed my name as Kabir Lalani. [HA-33340]

■ I, MALLIKARJUN K R/o. Flat No.508, Sierra Block, Tower-4 Praneeth Pranav Zenith, Bachupalle, Medchal - Malkajgiri Dist, Telangana changed My new name As: Kaliyambakkam Mallikarjuna S/o Kaliyambakkam Bala Subramanyam [SCA24000691]

■ I, K. SAILAJA REDDY D/o DASARADHA RAMI REDDY MARAMREDDY, R/o H.No.:8-2-120/120/A/10/A9, Anandsheel Enclave, Nandi Nagar, Road No:14, Banjarahills, Hyd-34 House Wife, shall henceforth be known as KONDURU LAKSHMI SAILAJA W/o KONDURU SAI MOHAN REDDY [HA-4348]

OLD AGE HOME

■ వృద్ధులు, NRI'S, విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, దీర్ఘకాలిక మంచాన నున్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్. ఉప్పల్ & ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'x' రోడ్. భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715 [H-783362]

TOURS & TRAVELS

■ నూతన సంవత్సర, కుంభమేళాలో కాశీ యాత్ర 9 నిద్రలు 12రో॥ అయోధ్య, త్రివేణి సంగమం, గయా, 2 శక్తి పీఠాలు. శ్రీ అన్నపూర్ణేశ్వరి ట్రావెల్స్ ఫోన్: 9347067958 [HA-16460]

Wanted

■ కర్మన్‌ఘాట్, మదీనాగూడ, నాగారం, AS రావ్ నగర్ ఏరియాలకు ఆఫీస్ బాయ్స్ (హెల్పర్స్) & హౌస్ కీపింగ్ లేడీస్ కావలెను. 9 గం॥ డ్యూటీ 4 W/O ESI, PF, జీతం. ఫోన్: 9032153413 [SCA24000690]

■ స్కూల్‌లో పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ కావలెను. రూ. 11,000/- - రూ.12,000/- నోట్ బుక్ పిల్లర్ 179, అత్తాపూర్. ఫోన్: 9959711549 [SCA24000693]

■ పెద్దమనిషిని (మగ మనిషి) చూసుకోవడానికి కేర్ టేకర్ మగమనిషి & హాస్టల్‌లో పనిచేయడానికి హెల్పర్స్ కా॥. జీ + వ. ఫోన్: 9848454499, 8367679977 [SCA24000694]

■ డిజిటల్ మార్కెటింగ్ డోర్ టు డోర్ సర్వే మార్కెటింగ్ చేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 20000/- ఫోన్: 9908911536, 9392256585 [SCA24000695]

■ డిసెంబర్ రెండవ వారంలో అమెరికా వెళ్ళుతున్న మాకు ఇంటి పనులు చేయుటకు 40-50 సం॥ వయస్సు గల ఆడ మనిషి కావలెను. USA విజిటింగ్ వీసా కలిగిన వారు మాత్రమే సంప్రదించగలరు. ఫోన్: 8121742155 [HA-99095]

■ వంట, ఇంటిపని, పిల్లలను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి కేర్ టేకర్స్ పంపబడును. ఫోన్: 6309807798, 9121099519 స్త్రీ/పు కావలెను. [SCA24000685]

■ గౌరవనీయమైన Part/Full Time సంపాదన కొరకు సంప్రదించండి ప్రముఖ బ్యాంకింగ్ సంస్థలో Manager Mani, 9985942266 [SCA24000678]

■ పనివారు కావలెను Hyd, బెంగళూరులో ఉండి ఇంటి, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ఫోన్: 9391912949/ 04040123376 [SCA24000603]

■ షిరిడి సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. 9391036931, 9246585901 [HA-14774]

■ రావూస్ సెక్యూరిటీ & హౌస్ కీపింగ్ ECILలో సె.గార్డ్స్ & హౌస్ కీపింగ్ బాయ్స్ & లేడీస్ కావలెను. జీ : 16K, 8hrs. 8686512852/9666249852 [SCA24000682]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [M-1253925]

■ అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీ: 14K+ ఫుడ్+వసతి. స్టేషన్ లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. 7386173670, 9849079995 [HA-14780]

■ త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ : 18K. Ph: 9160900024, 9640400073 [SCA24000672]

■ కారు డ్రైవర్ కావలెను. 4-5 సం.ల అనుభవం, వయస్సు 35 సం.ల లోపు, మంచి జీతం, వసతి+భోజన సౌకర్యం కలదు. Hyd. 7416396781 [HA-16480]

■ ప్రముఖ ఇంగ్లాండ్ Based అడ్వర్టైజ్ కంపెనీకి వర్క్ ఫ్రమ్ హోమ్ అభ్యర్థులు (జీతం & డైలీ శాలరీ) కావలెను. No age లిమిటెడ్. ఫోన్: 89199 80486 [B-4714]

■ Food Delivery Appలో పనిచేయుటకు Business Manager's కావలెను, M/F, Sal: Rs.25000/- Ph: 9063652828 [HA-33298]

■ Urgently required Watchmen with family room Available for Function hall at Tolichowki. Contact: 8919128445 [SCA24000692]

■ Walk-in Interview at Amrat Chits, Sec-bad 25th Nov 2024, 11AM - 4PM for Business Development Officers.9676387760. [SCA24000518]

■ Waves Water Treatment Solution Co needs Sr Service technicians -20k, Technicians 15k, Tranices 10k, Petrol alw. PF, ESI & Inc. 9989123012 [SCA24000663]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : ఇక్కడ మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453